విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 36 | volume: 1, Issue:36 | మంగళవారం 2 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయండి

- జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం...
- హెచ్ఎండీఏ పరిధిలో చెరువులను వెంటనే నోటిఫై చేయండి...
- ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...




హైదరాబాద్ : రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు.గత ఏడాది ఏర్పాటు చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిధిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

## యూపీఎస్సీ అభ్యర్థులకు కొత్త అవకాశాల మార్గం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యూపీఎస్సీ అభ్యర్థుల కోసం 'ప్రతిభా సేతు' అనే అత్యాధునిక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రవేశపెట్టినట్లు ప్రకటించారు. ఈ పోర్టల్ ద్వారా సివిల్ సర్వీసెస్ పరీక్షలో అతి స్వల్ప తేడాతో మెరిట్ జాబితాలో చోటు దక్కించుకోలేని అభ్యర్థులకు కొత్త అవకాశాలు లభించనున్నాయి. ఈ పథకం దేశంలోని ప్రతిభావంతులైన యువతకు ఉపాధి మార్గాలను సులభతరం చేయడం లక్ష్యంగా పనిచేస్తుందని ప్రధాని తెలిపారు. ఈ వినూత్న చొరవ యూపీఎస్సీ అభ్యర్థుల జీవితాల్లో కొత్త ఆశలను నింపనుంది.'ప్రతిభా సేతు' పోర్టల్‌లో మెరిట్ జాబితాలో చోటు దక్కించుకోలేని అభ్యర్థుల వివరాలను నమోదు చేయనున్నారు. ఈ వివరాలను ప్రైవేట్ కంపెనీలు యాక్సెస్ చేసి, తమ సంస్థలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ ద్వారా అభ్యర్థులు తమ నైపుణ్యాలకు తగిన ఉద్యోగ అవకాశాలను పొందే అవకాశం ఉంటుంది. ఈ పోర్టల్ యూపీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వేతర రంగంలో కూడా తమ సామర్థ్యాలను ప్రదర్శించే వేదికగా మారనుంది. ఈ పోర్టల్ ద్వారా ప్రైవేట్ సంస్థలకు అత్యంత నైపుణ్యం కలిగిన, శిక్షణ పొందిన అభ్యర్థులను గుర్తించే అవకాశం లభిస్తుందని ప్రధాని వివరించారు. యూపీఎస్సీ పరీక్షల్లో రాణించినప్పటికీ, చివరి దశలో విజయం సాధించలేని వారి ప్రతిభను వృథా కాకుండా చేయడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ చొరవ ద్వారా అభ్యర్థులు తమ కెరీర్‌ను విభిన్న రంగాల్లో నిర్మించుకోవడానికి ఒక విశాలమైన వేదిక లభిస్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పథకం యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 'ప్రతిభా సేతు' పోర్టల్ యూపీఎస్సీ అభ్యర్థులకు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అవకాశాలను అందించడం ద్వారా వారి భవిష్యత్తును సుసంపన్నం చేయనుంది. ఈ పోర్టల్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన యువతకు ఒక వరంగా మారనుందని, ఇది భారతదేశంలో ఉపాధి రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ప్రధాని స్ఫూర్తిదాయకంగా పేర్కొన్నారు.

## వైద్య విద్యార్థుల స్థానికత అంశం సుప్రీం కోర్టు సంచలన తీర్పు



వైద్య విద్యార్థుల స్థానికత అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. ఈ మేరకు గతంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం సంచలన తీర్పును వెలువరించింది.రాష్ట్రంలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి కోర్టు తేల్చి చెప్పింది. అదేవిధంగా స్థానికతపై తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.33 ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించింది. తెలంగాణలో లోకల్ రిజర్వేషన్లు పొందాలంటే.. కనీసం 9వ తరగతి నుంచి 12 వరకు చదవాల్సిందేనని సర్కార్ పెట్టిన నిబంధనను సమర్థిస్తూ.. నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అయితే, గతేడాది ఇచ్చిన మినహాయింపుతో ప్రయోజనం పొందిన విద్యార్థుల అలాగే కొనసాగించాలని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. ఈ కేసులో వైద్య విద్యార్థులు దాఖలు చేసిన అన్ని పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది.

## వెంటనే సీబీఐ విచారణకు లేఖ పంపండి



-కాళేశ్వరంపై బీజేపీ వైఖరే సరైందని రుజువైందన్న బండి సంజయ్...
-బీఆర్ఎస్‌ను కాపాడేందుకే కాంగ్రెస్ చర్యలు...

ఆలస్యం చేసిందని ఆరోపణకాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తమ పార్టీ బీజేపీ మొదటి నుంచి అనుసరిస్తున్న వైఖరే సరైందని మరోసారి స్పష్టమైందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఈరోజు ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం అవినీతిపై తాము మొదటి నుంచి సీబీఐ విచారణ కోరుతున్నామని గుర్తుచేశారు. అయితే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను కాపాడే ఉద్దేశంతోనే ఇన్నాళ్లూ చర్యలు తీసుకోవడంలో జాప్యం చేసిందని ఆరోపించారు. "ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిజానికి తలవంచి, ఈ కేసును సీబీఐకి అప్పగించేందుకు అంగీకరించింది. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సీబీఐకి లేఖ పంపాలి" అని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును విమర్శిస్తూ, గతంలో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) టోల్ టెండర్ల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను ప్రకటించిందని, కానీ నేటికీ అది కార్యరూపం దాల్చలేదని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కూడా ఒక డైలీ సీరియల్‌లా కొనసాగుతోందని ఆయన విమర్శించారు. కాళేశ్వరం విషయంలో ఇంత జరిగాక, బీఆర్ఎస్ నైతిక బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణకు ఆరెంజ్ అలెర్ట్ జారీ

- ఈశాన్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్లు...



తెలంగాణలో రాగల నాలుగురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లే కొద్దీ నైరుతి వైపునకు వంగి ఉందని.. దాని ప్రభావంతో రాబోయే 24గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఉత్తర ఒడిశా తీర ప్రాంతం, వాయువ్య బంగాళాఖాతంలో సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల విస్తరించి ఉందని.. మయన్మార్ తీరం నుంచి ఉత్తర ఒడిశా వరకు ఉన్న ద్రోణితో కలిసిపోయిందని వాతావరణశాఖ వివరించింది. ఈ క్రమంలో తెలంగాణలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆయా జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, హన్మకొండ, జగిత్యాల, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, నిర్మల్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. జనగాం, ఆదిలాబాద్, కామారెడ్డి, జనగాం, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నల్గొండ, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం కొత్తగూడెం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతాయని అంచనా వేసింది. ఆదిలాబాద్, హన్మకొండ, కామారెడ్డి, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలుంటాయని హెచ్చరించింది. ఈ నెల 4న రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, కామారెడ్డి, పెద్దపల్లి, మంచిర్యాల, వరంగల్, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ములుగు జిల్లా ఏటూరునాగారంలో 11.7, కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో 15, కొత్తగూడెంలో 19.2, నాగుపల్లెలో 12, మహమూబాబాద్ జిల్లా భూపతిపేటలో 11.9 సెంటీమీటర్ల భారీ వర్షపాతం రికార్డయ్యిందని టీజీ డీపీఎస్ వివరించింది.

## పిల్లల్ని ఎత్తుకెళ్లే ముఠా అరెస్ట్



- ఇంట్లో పెద్దలు లేని సమయాల్లో పిల్లలను టార్గెట్...

హైదరాబాద్ ప్రజలకు బీ అలెర్ట్.. మీ పిల్లలు జాగ్రత్త. నగరంలో చిన్నారుల్ని కిడ్నాప్ చేస్తూ టెన్షన్ పుట్టించిన ఓ ముఠా చివరకు పోలీసుల చేతికి చిక్కింది. పిల్లలను ఎత్తుకుపోయి వారిని విక్రయించేందుకు యత్నించిన ఈ ముఠాలో నలుగురిని చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుపై మాదాపూర్ డీసీపీ వినీత్ మంగళవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ ముఠా సభ్యులు ఇంట్లో పెద్దలు లేని సమయాల్లో పిల్లలను టార్గెట్ చేస్తున్నారని, రెక్కీ చేసి చిన్నారులను అపహరిస్తున్నారని తెలిపారు. ఆగస్టు 25న లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఏడాదిన్నర వయసున్న చిన్నారిని ఈ ముఠా సభ్యులు కిడ్నాప్ చేశారు. కాచిగూడలో ఐదేళ్ల బాలికను, లింగంపల్లిలో మరో బాలికను కూడా ఎత్తుకుపోయారు. గత ఏడాది కూడా ఐదేళ్ల బాబును కిడ్నాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మొత్తం నలుగురు చిన్నారులను(ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురు) రెస్క్యూ చేశారు. పిల్లలను ఎత్తుకెళ్లింది దత్తత పేరుతోనా? లేక ఇతర ప్రాంతాలకు విక్రయం చేయాలనే ఇంటెన్షనా.. అన్నదానిపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. దీని వెనక పెద్ద ముఠా ఉందా అనే కోణంలోనూ విచారణ జరుపుతున్నాయి. ఇటీవల మీ బంధువుల్లో, పరిచయస్తుల్లో ఎవరైనా చిన్నారులు కనిపించకుండా పోయి ఉంటే, తక్షణమే మీ స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు సూచించారు. పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

## ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి కలెక్టర్ సందీప్ కుమార్

**-సిరిసిల్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ....**
**-విద్యాలయం పరిసరాలు పరిశుభ్రం చేయించాలని ఆదేశాలు...**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి )** ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గదికి వెళ్లారు. ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, పరిశీలించారు. అనంతరం 6 నుంచి 10 తరగతి గదుల్లోని విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తుండగా, పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆవరణ అంతా మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు.



## పోలీస్, ఆర్టీసీ అధికారుల అప్రమత్తంతో బంగారం, నగదు సేఫ్



**జహీరాబాద్, సెప్టెంబర్ 1 (మన వార్త):** ఆర్టీసీ బస్సులో మరిచి పోయిన ఓ మహిళ బ్యాగు విషయం తెలుసుకున్న కోహీర్ ఎస్ఐ, జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ లు అప్రమత్తమై డబ్బు, బంగారం ఉన్న బ్యాగును సంరక్షించి బాధిత మహిళకు చేరే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆదివారం జహీరాబాద్ డిపో బస్సు నం. టిజి 35 జడ్ 0011 పల్లె వెలుగు జహీరాబాద్ నుండి తొర మామిడి వెళుతున్నప్పుడు కోహీర్ ఎక్స్ రోడ్ వద్ద నిర్మల అనే మహిళ బస్సు ఎక్కి కోహీర్ లో దిగింది. బస్సు దిగిన తరువాత ఆమె తన బ్యాగు బస్సులో మరిచిన విషయం గ్రహించి స్థానిక కోహీర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. వెంటనే ఎస్ఐ నరేష్ జహీరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు ఫోన్ ద్వారా సంప్రదించగా, డిపో మేనేజర్ బస్సు సిబ్బంది అంబరీష్, వి రాచన్న ను అప్రమత్తం చేశారు. ప్రయాణికురాలు మరచిన బ్యాగ్ ను బస్సులో గుర్తించి న సిబ్బంది తిరుగు ప్రయాణంలో కోహీర్ పోలీస్ స్టేషన్ లో బ్యాగ్ ను సురక్షితంగా ఎస్ఐ చేతుల మీదుగా బాధిత మహిళ కు అందించారు. బ్యాగు లో 12.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 50 వేల రూపాయలు నగదు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సకాలంలో స్పందించి మహిళకు సురక్షితంగా బ్యాగు ను అందించిన ఎస్ఐ ని, డిపో అధికారులను ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## నూతన గ్రామ పంచాయితీ కార్యదర్శి ని సన్మానించిన గ్రామస్తులు

**జగిత్యాల జిల్లా: సెప్టెంబర్ 1 మన వార్త ప్రతినిధి (తొవిటి వెంకటస్వామి)**



బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మి ని గ్రామ నాయకులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాండ్ర అశోక్ రావు చెనమళ్ళ ప్రవీణ్ కుంట మహేష్ గజ్జెల విజయ్ నక్క సత్తయ్య బొడ్డు భూపతి రావు నక్క కొమురయ్య గ్రామస్థులు పాల్గొన్నారు

## వరద నీటితో రవాణా అంతరాయం విద్యానగర్ కాలనీ ప్రజల ఆవేదన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 1 (మన వార్త ప్రతినిధి)** చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని చింతలచెరువు వరద నీరు రాష్ట్ర రహదారిపై చేరి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, కార్మికులు, వాహనదారులు ఈ మార్గాన్ని ఉపయోగించుకుంటుండగా రహదారి పైకి ఎగసిన నీరు రవాణాకు పెద్ద అడ్డంకిగా మారింది. స్థానికుల ఆరోపణల ప్రకారం, చెరువు ముందు భాగంలోని బఫర్ జోన్ పరిధిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు సాగడంతో వరద నీటి ప్రవాహం అడ్డుకుపోయి, రహదారిపై నిల్వవుతున్నది. దీనివల్ల ప్రజల ప్రాణ భద్రతకే ముప్పు ఏర్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. “కాసులకు కక్కుర్తి పడి అధికారులు నిర్మాణాలను అడ్డుకోకపోవడం, రాజకీయ నాయకుల ఒత్తిడితో నిర్లక్ష్యం వహించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరింత ప్రమాదం తప్పదు” అని స్థానికులు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ప్రజలు డిమాండ్ చేస్తూ, వరద నీటిని మళ్లించేలా భారీ స్థాయిలో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, రహదారి రవాణా సౌకర్యాలు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

## రైలుబడి కందికట్కూరు (ఎస్సీ కాలనీ) పాఠశాలలో పఠనోత్సవ కార్యక్రమం ప్రారంభం



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 01 (మన వార్త ప్రతినిధి):** విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించి,పఠన సంస్కృతిని అలవర్చే లక్ష్యంతో రాష్ట్ర సమగ్రశిక్ష ఆధ్వర్యంలో పఠనోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామ రైలు బడి (ఎస్సీ కాలనీ) ప్రాథమిక పాఠశాలలో ఈరోజు మండల విద్యాధికారి సి హెచ్. శ్రీనివాస్ గౌడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ “చదువుతూ నేర్చుకుందాం,నేర్చుకొని చదువుదాం. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రతిరోజు 30 నిమిషాలు రీడ్ కార్యక్రమానికి కేటాయించాం. తెలుగు,ఆంగ్లం మాత్రమే కాకుండా అన్ని సబ్జెక్టుల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం”అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తి పెరగడంతో పాటు,వారి సృజనాత్మకత,వ్యక్తీకరణ నైపుణ్యాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లలు పుస్తకాల పట్ల ఆసక్తి చూపి, వాటి ద్వారా జీవిత విలువలను గ్రహించేలా చేయడమే పఠనోత్సవ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. “నా పుస్తకం%ొ%నా కథ” అనే నినాదంతో కొనసాగుతున్న ఈ పఠనోత్సవం ఈరోజు సెప్టెంబర్ 1 నుండి ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం వరకు,ఈనెల 15వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

## కాళేశ్వరం కేసు సీబిఐకి అప్పగింతపై బిఆర్ఎస్ నిరసన పిలుపు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1 (మనవార్త):** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష సాధింపులకు దిగుతోందని, సీబిఐకి కేసు అప్పగించడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందని భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగ కాంతారావు తీవ్రంగా విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి కాంగ్రెస్ తప్పుడు ప్రచారమే చేస్తోందని, ఇప్పుడు సీబిఐ, ఈడీ లాంటి సంస్థలను వాడుకొని కేసీఆర్‌ను చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఇది మోదీ రేవంత్ చంద్రబాబు కూటమిగా వేసిన దుష్ట పన్నాగమని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 1, 2 తేదీలలో అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర బిఆర్ఎస్ పిలుపునిచ్చిందని రేఖ కాంతారావు వెల్లడించారు. భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాలలో జరగబోయే ఈ నిరసనల్లో జిల్లా, మండల, పట్టణ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సహకార సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థి %-% యువజన నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, సామాజిక మాధ్యమ నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, అభిమానులు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చాన పూజ...





**చందుర్తి, సెప్టెంబర్ 01, మన వార్త** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుని వద్ద సోమవారం 25 మంది ఆడపడుచులు కుంకుమార్చన పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు మంత్రాల ఉచ్చరణతో భక్తి పార్వశంతో మునిగిపోయారు. ఈ సందర్భంగా కాలనీ ( వాడ కట్టు ) మహిళలు మాట్లాడుతూ,ప్రతి ఏటా నిర్వహించే కుంకుమార్చాన పూజ కార్యక్రమంలో పాల్గొనడం,చాలా సంతోషం గా ఉందని తెలిపారు. ఈ పూజ కార్యక్రమం నిర్వహించినందుకు శ్రీ చైతన్య యూత్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కిష్టంపేట మాజీ సర్పంచ్ బాణాల గంగారెడ్డి,యూత్ సభ్యులు బోడిగే కాశీనాథం గౌడ్, వద్నల తిరుపతి,వద్నల మల్లేశం,మణి,కమలాకర్, ఎల్లయ్య, పుల్లూరి జెలంధర్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి, ముగ్గురి అరెస్టు



**జహీరాబాద్, సెప్టెంబర్ 1 (మన వార్త):** పేకాట స్థావరం పై దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె వినయ్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ పట్టణం మస్తాన్ కాలనీ లో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేశారు. పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేసిన ముగ్గురు జూదరులను పట్టుకు ని, వారి వద్ద నుండి 52 పేకాట ముక్కలు, 15 వేల 8 వందల రూపాయల నగదు, నాలుగు మొబైల్ ఫోన్ లను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**పెబ్బేరు. సెప్టెంబర్01 (మన వార్త ప్రతినిధి)** అత్యవసర సమయాలలో వైద్యం చేయించుకొని, దారిద్రరేఖకు దిగువ ఉన్నవారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డిని సంప్రదించగా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఆయన రెఫర్ చేశారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పెబ్బేరు మండల నాయకులు లబ్ధిదారులైనటువంటి బాలరాజుకు రూ. 60వేలు, భాస్కర్ రూ. 35వేలు, హైమావతి రూ. 10 వేల చెక్కులను పెబ్బేరు పట్టణంలో సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. దీంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే మెఘారెడ్డికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,బుర్రమోని రాములు యాదవ్,పాతపల్లి మాజీ సర్పంచ్ రవీందర్,మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్,మోతే రాములు,నరసింహ నాయుడు,నాయకులు వినయ్ కుమార్,వడ్డే అంజి,రణధీర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు,సత్యనారాయణ రెడ్డి,శివకుమార్,తిరుపతయ్య,మిర్చి వెంకటేష్,కాటమోని వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కాసానిలక్ష్మి నగర్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలంటూ సిపిఎం ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 1 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలోని సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలోని కాసానిలక్ష్మి నగర్‌కు మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఈరోజు పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ కాసానిలక్ష్మి నగర్ నివాసులకు వెంటనే ఎన్‌ఓసీ సర్టిఫికెట్లు ఇవ్వాలి, కరెంట్ మీటర్లు మంజూరు చేయాలి, తాగునీటి సదుపాయం కల్పించాలి, ఇళ్లకు నెంబర్లు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. అలాగే కాలనీలో బ్లీచింగ్ చల్లి దోమల మందు పిచికారీ చేయడంతో పాటు చెత్త సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు బచ్చలకూర శ్రీనివాస్, మిత్య శంకర్, నాగయ్య, చిలక వెంకటనారాయణ, లక్ష్మి, మెట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక మొరం అందుబాటులో ఉండేలా చూడాలి



**వేములవాడ సెప్టెంబర్ 1 (మన వార్త)** వేములవాడలో సుతారీ, సెంట్రింగ్ సంఘం భవనాల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇంటి నిర్మాణాలకు ప్రతిరోజూ ఇసుక, మొరం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వాహనాలకు అనుమతులు ఇవ్వకపోవడం వల్ల ధరలు పెరిగాయని, వాహనాలు సీజ్ చేయడం వల్ల కార్మికులు, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.

## ఘనంగా 69 వ భారతీయ భీమా వారోత్సవాలు



**జహీరాబాద్, సెప్టెంబర్ 1 (మన వార్త):** భారతీయ జీవిత భీమా 69 వ వారోత్సవాలు జహీరాబాద్ ఎల్ఐసి శాఖలో ఘనంగా ప్రారంభించారు. స్థానిక ఎల్ఐసి శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ రాజు, అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్ రావు, డెవలప్మెంట్ అధికారి నరేంద్ర రెడ్డి, రాజు, లియాఫీ అధ్యక్షులు ఈ విఠల్ గౌడ్, నాయకు లు ప్రవీణ్, సుభాష్, చంద్రా రెడ్డి, కార్యాలయ అధికారు లు రఘురామ శాస్త్రి, నరసింహ, స్టాఫ్ యూనియన్ నాయకు లు అశోక్, శ్రీనివాస్, సిబ్బంది, ఏజెంట్లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ 1956 లో ఏర్పడిన జీవిత భీమా సంస్థ పట్టణ, గ్రామీణ, పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలందరికి జీవిత భీమా భద్రత కల్పిస్తూ, సంస్థ లక్ష్య సాధనకు కృషి చేస్తుందని, అందుకు అధికారాలు, ఏజెంట్ల కృషి ఉందని అన్నారు. ఈ నెల 4 న గురు దివాస్ గా, ఏజెంట్ దినోత్సవంగా కార్యక్రమం నిర్వహించి భీమా ఉత్సవాలు ముగిస్తామని అన్నారు. అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లియాఫి అధ్యక్షులు విఠల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వి తేజ్ రెడ్డి, కోశాధికారి పోలీస్ ప్రవీణ్ పాటిల్ కోరారు.

## వర్షాలకు ఇల్లు గోడ కూలి ప్రమాదం తప్పింది...



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 01 (మన వార్తా ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామంలో సోమవారం జుట్టు పోచయ్యకు చెందిన ఇంటి గోడ కూలిపోయింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో గోడ దగ్గర ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రస్తుతం వర్షాలకు ఇంటి పైన కవర్ కప్పినప్పటికి వర్షపు నీరు గోడలోకి చేరి పూర్తిగా నానిపోవడంతో ఒక్కసారిగా గోడ కూలిపోయిందని బాధితుడు పోచయ్య తెలిపారు. దీనిపై స్థానిక పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా,గతంలో ఒకసారి వర్షాలకు గోడ కూలగా మరమ్మతులు చేపించుకున్నారని,ఇటీవల వర్షాల కారణాలవల్ల మళ్లీ కూలిపోవడంతో విషయం ఉన్నతాధికారులకు తెలిపి బాధిత కుటుంబాన్ని పునరావాస కేంద్రానికి తరలిస్తామని తెలిపారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కంటోన్మెంట్ బోర్డ్ సీఈవోతో సమావేశం



**కంటోన్మెంట్ సెప్టెంబర్ 1 మన వార్త :**మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కంటోన్మెంట్ బోర్డ్ ఆఫీసులో సీఈవో మధుకర్ నాయక్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ. కంటోన్మెంట్ ప్రాంతంలో భవనాల నిర్మాణానికి మోర్టగేజ్ విధానం అమలు చేయడం వల్ల 150-200 గజాల స్థలంలో ఇల్లు కట్టుకునే మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల అభ్యర్ధన మేరకు సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కంటోన్మెంట్ భూములుగాను 303 కోట్ల రూపాయలు జమ అయినందున, ఆ నిధులను డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వినియోగించాలని కోరారు. రోడ్లను పదే పదే పగలగొట్టకుండా, పెద్ద పైపులు వేసి శాశ్వత పరిష్కారం తీసుకోవాలని, పైపులు వేసిన వెంటనే రోడ్లు కూడా తక్షణమే వేయాలని సూచించారు. కొత్త పైప్లైన్లలో వర్షపు నీరు మాత్రమే పారేలా ప్రత్యేక చర్యలు తీసుకుని, డ్రైనేజ్ నీరు కలిసిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలు స్థానిక సమస్యలపై చర్చ జరగగా, ఎంపీ ఈటల రాజేందర్ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంగా చెప్పారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ గారికి వినతి




**కొడిమ్యాల:సెప్టెంబర్ 01 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పోతారం మరియు సూరంపేట పంప్ హౌస్ పరిధిలో అసంపూర్తిగా వున్నా కాలువల నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేసి రైతుల సమస్యలను పరిష్కరించవలసిందిగా ఈరోజు కలెక్టర్ గారికి ప్రజావాణి ద్వారా వినతి పత్రం అందించారు గత ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే గారు "గెలిచిన 6నెలల లోపలే కాలువల పనులు పూర్తిచేస్తా, రైతుల కష్టాలను తొలగిస్తా" అని హామీ ఇచ్చినప్పటికీ, ఈ రోజు వరకు పనులు ఏవీ జరగకపోవడం రైతుల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్నట్లుగా కాలువలు అసంపూర్తిగా వదిలేయబడటంతో పంటలకు నీటి సరఫరా లోపించి రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటున్న ఈ సమయంలో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి కాలువల పనులు పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు ఈకార్యక్రమంలో కొడిమ్యాల మండల ఐక్య రైతు వేదిక అధ్యక్షులు ఏలేటి నర్సింహా రెడ్డి పాల్గొనగా, రేకులపెల్లి తిరుపతి రెడ్డి, రాచకొండ చందు, అక్కినపెల్లి నరేష్ మరియు మొగిలి వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

## యూరియా కోసం ధర్నా రాస్తారోకో చేపట్టిన రైతులు, భారీగా నిలిచిపోయిన వాహనాలు



**నార్సింగి సెప్టెంబర్ 1 (మన వార్తా ప్రతినిధి)** ఎరువుల కోసం రైతన్నలకు గోస తప్పడం లేదు. ఒక పక్క మండలానికి సరిపడ యూరియా అందిస్తున్నామని అధికారులు చెబుతున్నారు, పక్క మండలానికి యూరియా సరఫరా జరుగుతున్నా సరిపోయినంత మొత్తం లో ఇక్కడ రాక రైతులకు ఇబ్బందుకు తప్పడం లేదు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం తో పాటు మరో ఎరువుల దుకాణానికి మొత్తం రెండు లారీల యూరియా రాగా పంపిణీ చేశారు. గంటల కొద్దీ లైన్ లో నిలబడ్డా వచ్చిన యూరియా సరిపోక కొందరు రైతులు బాధతో వెనుదిరిగారు. సోమవారం మరో ఎరువుల దుకాణానికి 300 యూరియా సంచులు రాగా విషయం తెలుసుకున్న రైతులు ఒక్క సారిగా పెద్ద సంఖ్యలో దుకాణం వద్దకు చేరుకున్నారు. అధిక సంఖ్యలో వచ్చిన కొనుగోలు దారులతో దుకాణం వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. రద్దీని అదుపు చేయలేక దుకాణం దారుడు షట్టర్ వేసి పోలీసు అధికారులకు సమాచారం అందించాడు. అక్కడికి చేరుకున్న పోలీసులు రైతులకు సముదాయించడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. పరిస్థితిని అదుపు చేయడం కోసం యూరియా కోసం వచ్చిన రైతులకు రైతు వేదిక వద్దకు వెళ్లి టోకెన్ తీసుకోవాలని, అప్పుడే యూరియా ఇస్తామని స్పష్టం చేశారు. గంటల కొద్దీ లైన్ లో నిలుచున్న రైతులు, మళ్ళీ రైతు వేదిక వద్ద లైన్ లో నిలబడాలా అంటూ జాతీయ రహదారి పై చేరి ఆందోళన చేబట్టారు. ఆందోళన చేస్తున్న రైతులకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు సంఘీభావం తెలిపారు. రైతుల ఆందోళనతో రహదారి పై వాహనాలు భారీగా నిలిచిపోయాయి దీంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ సృజన రైతులను సముదాయించి ఆందోళన విరమింప చేసారు. అనంతరం రైతు వేదిక లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారులు విజృంభణ, దివ్య లు పోలీసుల పహరా లో టోకెన్లు అందించి ఒక్కో రైతుకు ఒక యూరియా సంచి అందజేశారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెంద వలసిన అవసరం లేదని, ఇప్పటి వరకు మండలానికి 396 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, ఈ ఏడు రావాల్సిన మిగతా 237 మెట్రిక్ టన్నుల యూరియా కూడా త్వరలోనే పంపిణీ చేస్తామని అన్నారు. యూరియా లోడ్ వచ్చినప్పుడు రైతు వేదికలో రైతులకు టోకెన్లు ఇస్తామని, యూరియా అవసరమున్న రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ వెంట తెచ్చుకోవాలని, టోకెన్ తీసుకున్న రైతులకు మాత్రమే యూరియా అందిస్తామని స్పష్టం చేశారు.



## తెలంగాణ బ్రాహ్మణ సంఘం మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 1 మన వార్త :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబుని అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మల్కాజ్గిరి నియోజకవర్గం లో తెలంగాణ బ్రాహ్మణ సంఘానికి స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో బ్రాహ్మణ కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్న నేపథ్యంలో వివాహాలు, కర్మకాండలు,సామాజిక కార్యక్రమాల నిర్వహణ కోసం సమగ్ర బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం అవసరమని వివరించారు. ఈ స్థల కేటాయింపు ద్వారా పేద బ్రాహ్మణ కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన హితవు చెప్పారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిని మంత్రి సానుకూలంగా స్వీకరించి, తక్షణమే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి మర్రి రాజశేఖర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణ సమాజం సంక్షేమం పట్ల ఆయన చూపిన శ్రద్ధను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, కార్యదర్శి,పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## మైనంపల్లి ఆధ్వర్యంలో ప్రశాంత్ విహార్ థీమ్ పార్క్ ప్రజల వినియోగంలోకి




**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 1 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కౌకూర్ ప్రశాంత్ విహార్ కాలనీలో గతంలో నిరుపయోగంగా ఉన్న థీమ్ పార్క్ ఇప్పుడు ప్రజల వినియోగంలోకి వచ్చింది. హార్టికల్చర్ శాఖ రూ. 8 లక్షల వ్యయంతో పార్క్‌లో కొత్తగా ప్లాంటేషన్ పనులు ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సోషల్ ఆక్టివిస్టు తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ. మైనంపల్లి హనుమంత్ రావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు 75 లక్షల వ్యయంతో ఈ థీమ్ పార్క్ నిర్మాణానికి శాసనమండలి ఆమోదం తీసుకురావడం జరిగింది. అధికారులు వాకింగ్ ట్రాక్‌లోని బురద తొలగించి మొరం మట్టి వేసి, పార్క్‌ను ప్రజలు మరింత సౌకర్యవంతంగా వినియోగించుకునేలా చూడాలి అని సూచించారు. పార్క్ ప్రారంభం కావడంతో కాలనీ సీనియర్ సిటిజన్లు, మహిళలు, యువత సంతోషం వ్యక్తం చేశారు. థీమ్ పార్క్ నిర్మాణానికి సహకరించిన 133 డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురునాధం, తివారి, రామకృష్ణ, ధర్మారెడ్డి, సుభేదార్ యాదవ్, సమ్రాట్, మాధుకర్, సాయి, కాశి బాబు, జగదీశ్, లక్ష్మీకాంత్, రాజన్న, ప్రభాకర్, శివరాజ్, ప్రవీణ్, కిరణ్, చందు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా బుర్రన్న గుడిలో అన్నదాన కార్యక్రమం




**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 1 మన వార్త:** అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ మచ్చబొల్లారం పరిధిలోని బుర్రన్న గుడి వద్ద వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం డాక్టరేట్ గ్రహీత నర్ల సురేష్, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్ల సురేష్ మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల కోసం విశేషంగా అన్నదానాన్ని నిర్వహిస్తున్నాం. సమాజంలో ఐక్యత, సౌహార్ధం, సేవాభావం పెంపొందించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరం అని పేర్కొన్నారు. గణేష్ మండపంలో స్వామివారి ఆశీర్వాదాల మధ్య వందలాది మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. స్థానికులు, కమిటీ సభ్యులు,భక్తులు ఒకే వేదికపై కలిసిన ఈ శుభసందర్భం అన్నదానం మహా దానం అన్న తాత్పర్యాన్ని గుర్తుచేసింది. విజయ్ కుమార్ మాట్లాడుతూ. ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తాము. గణేష్ భక్తి ఆరాధనతో పాటు మానవత్వం కోసం చేసే సేవలకు మనం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి అని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన మల్లపు శంకర్ రెడ్డి, బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, డప్పు రాజు, ధనరాజ్, శ్రీదేవి, శ్రీనివాస్, వెంకటేష్, జితేందర్ తదితరులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం ఘనవిజయాన్ని సాధించింది.

## ఆశా వర్కర్లను నిర్బంధించడం దుర్మార్గం సీఐటీయూ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ ఒకటి మన వార్త :** మల్కాజిగిరి,అల్వాల్, చెరపల్లి, కేసర్ పీహెచ్‌సీ పరిధిలో ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆశా వర్కర్లను నిర్బంధించడం దుర్మార్గమని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్నికృష్ణన్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. రేవతి కళ్యాణి తీవ్రంగా విమర్శించారు. నాయకులు మాట్లాడుతూ. సెప్టెంబర్ 1న జరగనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి ఆశా వర్కర్లు వెళ్తారనే భయంతో, వారిని ఆదివారం, సోమవారం పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి సంతకాలు చేయించడం, లేటర్లు రాయించడం ద్వారా భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యవ్యతిరేక చర్య అని అన్నారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. ఆశా వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధాన డిమాండ్లు ప్రతి ఆశా వర్కర్‌కు నెలకు రూ.18,000 ఫిక్స్ వేతనం ఇవ్వాలి. పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి. పనిభారం తగ్గించాలి. వేతనాల కోత విధానాన్ని వెనక్కి తీసుకోవాలి. పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రతలు కల్పించాలి. 2021 జూలై డిసెంబర్ పీఆర్‌సీ ఏరియర్స్ చెల్లించాలి. ఏఎన్ఎం, జీఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు నేరుగా పదోన్నతులు ఇవ్వాలి. గ్రాట్యుటీ, పెన్షన్ హక్కులు కల్పించాలి. ఆశా వర్కర్లు ప్రజలకు వైద్యసేవలు అందించే కీలక భుజస్కంధమని, వారికి గౌరవప్రదమైన వేతనాలు,హక్కులు కల్పించకపోవడం అన్యాయమని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు.




## ఎంపీ రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి



**- బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ ....**

**-బిజెపి ఆధ్వర్యంలో ఎంపీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం...**

**గజ్వేల్ సెప్టెంబర్ 01 మన వార్త ప్రతినిధి**

ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల అధికార యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో జరిగిన దురదృష్టకర సంఘటన భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు,చేసిన రాహుల్ గాంధీ చిత్రపటాన్ని సోమవారం గజ్వేల్ లో బీజేపీ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్వర్యంలో దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ ఇటివల బీహార్ ఎన్నికల్లో అధికార యాత్ర లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లిని అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడడం హేయమైన చర్య అని ఓటు చోరి అనే దొంగ నాటకాన్ని ప్రజలు నమ్మకపోవడంతో మనోవేదనకు గురైన రాహుల్ గాంధీ పిచ్చి పిచ్చి గా మాట్లాడుతున్నడు అని భారతదేశంలో స్త్రీ మూర్తులను గౌరవిస్తామని స్త్రీలను పరాశక్తిగా చూస్తామని అలాంటి తల్లి ని చులకనగా మాట్లాడిన రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య , సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు బిజెపి సీనియర్ నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, వంజరి రాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు మణి శేఖర్ ,మాజి కౌన్సిలర్ చంద్రబోస్, వెంకట్రాంరెడ్డి, కర్నాల శ్రీనివాస్, గణపతి మండల ప్రధాన కార్యదర్శిలు లు ఇప్ప స్వామి, బారు అరవింద్,మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్, స్వామి, బిజెవైయం నాయకులు అనిల్ , గజ్వేల్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ గౌడ్,నాయకులు రామస్వామి, సత్యనారాయణ,మహేష్, అశోక్ ,నాగరాజు, బాబు ,నరేష్ తదితరులు పాల్గొన్నారు

## యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు



**గజ్వేల్ సెప్టెంబర్ 01 మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా వినాయక నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు,సోమవారం గణపతి మండపంలో విశేష పూజలు నిర్వహించి, స్తానిక ఆర్యవైశ్య నాయకులు హనుమంత్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్, గోలి సంతోష్,తాజా మాజీ కౌన్సిలర్ రహీం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ యంగ్ స్టార్ యూత్ సభ్యులు భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభిందనీయం అని యువత సన్మార్గంలో నడవాలని ఆధ్యాత్మిక ధార్మిక సేవా కార్యక్రమంలో ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న యంగ్ స్టార్ యూత్ వారిని అభినందించారు, ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్లను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 1(మన వార్త ప్రతినిధి)**

ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ నేడు చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశా వర్కర్లు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేసి చిన్న శంకరంపేట పోలీసులు ఆశా వర్కర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు, పోలీస్ స్టేషన్లో సైతం ఆశా వర్కర్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు వారికి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి మద్దతు తెలిపారు,ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు దేవమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పనికి తగ్గ వేతనం చెల్లించాలని ఉద్యోగ భద్రతలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు పెండింగ్ పిల్లలను తక్షణమే చెల్లించాలని పిఎఫ్ ఈఎస్ఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు దేవమ్మ, లలిత, రేణుక, కవిత, వనిత, తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ, వాన, చలి అని లేకుండా నిరంతరం మున్సిపల్ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వారు పారిశుధ్య కార్మికులు అని, వారికి ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, వారి ఆరోగ్య రీత్యా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి, టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీపీ,షుగర్ వంటి వ్యాధులకు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చని, మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, ప్రత్యేకత గురించి వారు వివరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచే కార్మికులు వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ, వైద్యులు చందన, ఫార్మానోద్దిన్ మహామూత పటేల్, సంధ్య రాణి, ఝాన్సీ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి పంజాల ప్రతాప్ గౌడ్, సూపర్ వైజర్లు అరుణ, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది రామకృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం లో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు



**చేగుంట సెప్టెంబర్ 1 (మన వార్తా ప్రతినిధి)**


చేగుంట మండలం వడియారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వడియారం గౌడ సంఘం ఆధ్వర్యంలో 2000 ఈత మొక్కలు నాటారు ఈ సందర్భంగా గౌడ సంఘ సభ్యుడు మాట్లాడుతూ మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో మన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాసరెడ్డి అండదండలతో ఎక్సైజ్ సూపర్డెంట్ ఆఫ్ మెదక్, సహకారంతో 2000 ఈత మొక్కలను ప్రభుత్వ అనుమతితో నాటడం జరిగిందనీ . ఈ మొక్కలను సక్రమంగా కాపాడుకుంటూ అటు ప్రభుత్వానికి ఎక్స్చేంజ్ శాఖకు, ప్రజలకు కూడా ముందు ముందు అన్ని విధాల పానీయాలు మంచి స్వచ్ఛమైన కళ్ళు ఇస్తామనీ అన్నారు. రామయంపేట ఎక్సైజ్ ఎస్సై విజయ సిద్ధార్థ్ మాట్లాడుతూ చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత గౌడ సంఘం తీసుకోవాలని అన్నారు. ప్రజలకు నాణ్యమైన కళ్ళు అందించవలసిన బాధ్యత గౌడ సంఘానికి ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ సిద్ధార్థ, హరీష్, ఎక్స్చేంజ్ సిబ్బంది,దుర్గరెడ్డి, స్వామి, కనకరాజు, వేణు, పంచాయతీ సెక్రెటరీ విజయపాల్ రెడ్డి, ఏపీవో శ్వేత, టెక్నికల్ అసిస్టెంట్ మాచర్ల, ఫీల్డ్ అసిస్టెంట్ లావణ్య, గౌడ సంఘం అధ్యక్షులు యాద గౌడ్, అంకన్న గారి వెంకట గౌడ్, తీగల రామస్వామి గౌడ్, గిరి గౌడ్, సత్యనారాయణ గౌడ్, వెంకట గౌడ్, యాద గౌడ్, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## సాంస్కృతిక సేన కమిటీ కార్యవర్గ సభ్యులుగా పొట్టల శివకుమార్



**జమ్మికుంట, సెప్టెంబర్ 01( మన వార్త (ప్రతినిధి):** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన జిల్లా కార్యవర్గ సభ్యులుగా, జమ్మికుంట మండల అధ్యక్షులు గా పొట్టల శివకుమార్ నియామకం చేయడం జరిగింది. జమ్మికుంట మండల గోవిందపూర్ గ్రామానికి చెందిన పొట్టల శివకుమార్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా జమ్మికుంట మండల అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న అందచేశారు.

## చట్టాల పకడ్బందీ అమలుతో నేరాల అదుపు




**-ఉమెన్స్ వింగ్ అధ్యక్షురాలు బి సుమిత్ర...**

**జహీరాబాద్, సెప్టెంబర్ 1 (మన వార్త):** చట్టాల పకడ్బందీ అమలు తో నేరాలు అదుపు చేసే అవకాశం ఉంటుందని, అందుకు ప్రజల సహకారం ఎంతైనా ఉంటుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమీషన్ జహీరాబాద్ డివిజన్ ఉమెన్స్ వింగ్ అధ్యక్షురాలు బి సుమిత్ర అన్నారు. ఎన్ హెచ్ ఆర్ ఎస్ జడ్ కె జహీరాబాద్ డివిజన్ అధ్యక్షురాలు బి సుమిత్ర, మండల ఉమెన్స్ వింగ్ అధ్యక్షురాలు రాధిక, న్యాల్కల్ మండల చైర్మన్, అధ్యక్షులు నర్సింలు, నవీన్ కుమార్ లు, స్థానిక గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యం కాశీనాథ్ ను గౌరవ పూర్వకంగా కలిసి సన్మానించి పలు విషయాల పై చర్చించారు. ఈ సందర్భంగా బి సుమిత్ర మాట్లాడుతూ రక్షక భటులు చట్టాలు పకడ్బందీగా అమలు చేసే సందర్భంలో ప్రజలు సహకారం అవసరం ఉంటుందని, అప్పుడే నేరాలు తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. చట్టాలు, నేర శిక్షల పై అవగాహన కల్పించాలని అన్నారు. కఠిన శిక్షల పై అవగాహన కలిగి ఉన్నప్పుడు నేరాలు చేయడానికి వెనుకాడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. దాతలను గుర్తించి సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రయత్నం చేయాలన్నారు. సీసీ కెమెరా లతో కొంత మేర నేరాలు అదుపు అవ్వడమే కాకుండా, నేరస్తులను సులువుగా పట్టుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు. పోలీసు వ్యవస్థతో సమన్వయంతో ఉంటూ, ముందస్తు సమాచారం ఇస్తూ, నేరాలు అదుపు చేయడంలో ప్రజలు ప్రధాన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు



**-మొయినాబాద్ మండల నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబెర్ గుర్రల భాస్కర్...**

**మొయినాబాద్ సెప్టెంబర్ 01:(మన వార్త ప్రతినిధి )**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఇందిరమ్మ కమిటీ మెంబర్ గుర్రాల భాస్కర్,కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం బడుగు బలహీనవర్గాల క్షేమం కోసం పని చేస్తుందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీ లలో ఒక్కో గ్యారంటీని ప్రజలకు అందిస్తూ సంక్షేమంలో దూసుకుపోతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ పథకంలో ముందుకు సాగుతున్నది అని గుర్రాల భాస్కర్ తెలిపారు....

## ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ముందు యూరియా కోసం చెప్పులను క్యూలోబెట్టిన రైతులు...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 1 (మన వార్త ప్రతినిధి)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం ఐదు గంటలకే చెప్పులను వరుసల పెట్టి క్యూ లైన్ లో నిలబడ్డారు, యూరియా కోసం రైతుల పెద్ద ఎత్తున దుకాణాల వద్దకు తరలిరావడంతో పోలీసు పహారలో టోకెన్ లను ఇచ్చి యూరియా బస్తాలను అందజేశారు, యూరియా కోసం రైతులకు ఇంకా తిప్పలు తప్పడం లేదు, ప్రభుత్వం వైపు రైతులకు సరిపడా యూరియా ఉందని చెబుతున్న ఇక్కడ మాత్రం రోజురోజుకు యూరియా తిప్పలి రైతులు ఎదుర్కొంటున్నారు, యూరియా వస్తుందంటే చాలు ఇంటికి తాళం వేసి పనులు మానుకొని భార్యాభర్తలు చంటి పిల్లలను ఎత్తుకొని దుకాణాల వద్దకు పరుగులు తీస్తున్నారు, గత పది రోజుల నుండి యూరియా కోసం ఎక్కడ తిరిగిన దొరకడం లేదని ఒక వ్యక్తికి ఒక యూరియా సంచి ఇవ్వడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియా అందించాలని రైతుల డిమాండ్ చేశారు,

## చలో హైదరాబాద్ వెళ్లకుండా ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టులు...



**నిజాంపేట సెప్టెంబర్1(మన వార్తా ప్రతినిధి)**

నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం పోలీసులు ఆశ వర్కర్లను ముందు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్నామని, జీతాలను పెంచాలనే విషయంలో చలో కమిషనరేట్ ముట్టడికి బయలుదేరుతున్న తరుణంలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం దారుణంఅన్నారు. ఈ కార్యక్రమంలోఆశ వర్కర్లు బండారి లక్ష్మి, కొమ్మట బాలమణి, ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం పట్టణ కమిటీ ధర్నా...



**-ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం...**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. సోమవారం రోజు సిపిఎం పోరుబాటలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం ముందు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అర్బన్ కాలనీ వార్డులో డ్రైనేజీ సమస్యలతో లైటింగ్ సిస్టం లేక కాలనీ వాసులంతా తీవ్రమైన ఇక్కట్లుకు గురవుతున్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణ రోడ్లన్నీ గుంతలమైమై ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయన్నారు. ఇందిరమ్మ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగిన వాటర్ పంపిణీ చేసే విషయంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని తెలిపారు. 700 సర్వేనెంబర్ లో పట్టాలిచ్చిన లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలను కేటాయించే విషయంలో ఇటు ప్రజాప్రతినిధులు , అటు అధికారులు పేద ప్రజల పక్షాన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలం వెళ్ళదీస్తున్నారనిన్నారు. ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలబడి ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు అన్నారు. పట్టణంలో అధికంగా ఉన్న కుక్కల బెడదను నివారించి ప్రజలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలు పట్టణంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న స్థానిక శాసనసభ్యులు పరిశీలనలకే పరిమితం అవుతున్నారు తప్ప సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఆలోచన చేయడం లేదని వారు అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రచారాలు , ఆర్భాటాలకు పరిమితం అవుతున్నారు తప్ప క్షేత్రస్థాయిలో పనిచేసే విధానం కనబడుటలేదనిన్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో 35 వార్డులలోని ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య , బందెల ఎల్లయ్య , వనం రాజు , కల్లూరి నాగమణి , పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య , బర్ల వెంకటేష్ పట్టణ నాయకులు లక్ష్మయ్య , రాములు , బాబు నరసింహ బాలమణి , బట్టు లక్ష్మి , కన్నబోయిన అరుణ , ధనమ్మ , లక్ష్మమ్మ , హేమలత , కళావతి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నేలకొరిగిన మొక్కజొన్న పంట...



**నిజాంపేట సెప్టెంబర్1 (మన వార్తా ప్రతినిధి)**

నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన భాజా తిరుమల్ యొక్క మొక్కజొన్న పంట భారీ వర్షాలకు నేల కొరగడం జరిగింది. ఆరుగాలం శ్రమించి పండించిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో పంట పూర్తిగా నష్టపోయిందని ఆవేదన గురయ్యాడు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

# యూరియా కోసం క్యూలైన్లో నిలబడి స్పృహ తప్పి పడిపోయిన రైతు...




**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 1 (మన వార్తా ప్రతినిధి)**


చిన్న శంకరంపేట మండలం మడూర్ ప్రాథమిక సహకార సంఘానికి యూరియా వచ్చిందని విషయం తెలుసుకున్నరైతులు బారులు తీరారు, ఉదయం 5 గంటల నుండి వరుసలో నిలబడిన రైతు స్పృహ తప్పి పడిపోయిన సంఘటన చోటుచేసుకుంది, యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు ఉదయం నుండే వరుసలో నిలబడిన రైతు గజగట్లపల్లి గ్రామానికి చెందిన సిద్ధిరాములు స్పృహ తప్పి పడిపోయాడు, ఓవైపు వర్షం పడుతున్న యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలో ఎక్కడ యూరియా వచ్చిందని సమాచారం తెలిసిన పరుగులు తీసి పోవడం జరుగుతుందని, ఒక వ్యక్తికి ఒక యూరియా సంచి ఇవ్వడంతో పంటకు సరిపోకపోవడంతో దుకాణాల వద్దకు వెళ్లి పడిగాపులు కాస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, సకాలంలో యూరియా పంటకు అందించకపోతే ప్రయోజనం ఉండదని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి రాక నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియాను అందించాలని వారు కోరారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 179 వినతులు



**హనుమకొండ సెప్టెంబర్ 01(మనవార్త ప్రతినిధి):**ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు 179 వినతులను అందజేశారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరగా ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే ప్రజావాణి కార్యక్రమం నాటికి వినతులను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్,పలు శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బంగ్లా పై నుంచి కింద పడ్డ వ్యక్తికి తీవ్ర గాయాలు...



**నిజాంపేట సెప్టెంబర్1(మన వార్తా ప్రతినిధి)**

నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామంలో నిర్మాణంలో ఉన్న చర్చి వద్ద సోమవారం ప్రమాదం జరిగింది. నిజాంపేటకు చెందిన మేస్త్రీ మాసుల రాజు నాలుగో అంతస్తు నుంచి జారి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన రెండు కాళ్లు విరిగిపోయాయి. తీవ్ర గాయాలైన రాజును స్థానికులు గమనించి వెంటనే ప్రైవేటు వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# భువనగిరిలో బిఆర్ఎస్ ధర్నా సీఎం దిష్టిబొమ్మ దగ్ధం...

**-కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేస్తున్నవి అసత్యపు ఆరోపణలు...**

**-భువనగిరి జిల్లా కేంద్రంలో భారీగా ట్రాఫిక్ జాం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి** కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణల పై నిరసనంగా సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక జడ్జీవన్ రాయ్ చౌవరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాస్తారోకో నిరసన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి , ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , బూడిద బిక్షమయ్య గౌడ్ , టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డిలు పాల్గొని రాస్తారోకో నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీనితో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులకు ట్రాఫిక్ క్లియర్ చేయడానికి చాలా సమయం పట్టింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై బిజెపి కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలని , రెండు పార్టీలు ఆడుతున్న నాటకాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని , తెలంగాణ రైతుల కోసం కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశారు. కానీ నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావుకు 30 నుంచి 40 సార్లు మైకు కట్ చేసి మాట్లాడించకపోవడం అసెంబ్లీలో బిజెపి పార్టీ మాత్రమే కాలేశ్వరం రిపోర్టు పైన సిబిఐ విచారణ కోరింది అన్నారు. 37 మట్టిని కూడా తీయని ఈ ప్రభుత్వం కేసీఆర్ పై ఇలాంటి ఆ అభాండం వేయడం హేయమైన చర్యని బిఆర్ఎస్ నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా , మండల , పట్టణ , గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.



## ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ సెప్టెంబర్ 01(మనవార్త ప్రతినిధి):**సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్‌లో ఎంపీల మద్దతు కోసం పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల,రాజ్యాంగ పరిరక్షణ పట్ల స్పష్టమైన అవగాహన కలిగిన సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి అభ్యర్థిగా, కూటమికి ట్రంప్ కార్డుగా నిలుస్తున్నారని అన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేసిన ఆదర్శ యూత్ సభ్యులు...




**చేగుంట సెప్టెంబర్1(మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అంద చేశారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని, గ్రామాలలో ఇటువంటి సేవ భావం కలిగి ఉండాలని తెలియజేశాడు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు బెదరమైన అంజి బెదరమైన సాయి కుమార్.బెదరమైన రజినీకాంత్ బెదరమైన. దుర్గాప్రసాద్ బెదరమైన స్వామి మంగలి సాయికుమార్ దారమైన దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి...



**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 49 అర్జీల స్వీకరణ...**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా రెవెన్యూ స్థానిక సంస్థల కలెక్టర్లు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 49 అర్జీలను , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండాఎప్పటికప్పుడ పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 40 జిల్లా పంచాయతీ శాఖ 4 , సంక్షేమ శాఖ , మున్సిపాలిటీ , విద్యా , సర్వే ల్యాండ్స్ , లీడ్ బ్యాంకు శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పి.డి విజయ సింగ్ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలి...



**-ఇందిరమ్మ ఇంటికి నీళ్లు కొట్టిన జిల్లా కలెక్టర్.**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమ వారం రోజు భువనగిరి మండలం రామచంద్రాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులకు పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో భాగంగా ఇంటికి నీళు కొడుతున్న అతికం నర్సింహ తో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటికి నీళ్లు కొట్టిన జిల్లా కలెక్టర్. ఇందిరమ్మ ఇంటి మంజూరీ కోసం ఎవరికి అయినా డబ్బులు ఇచ్చారా అని అడిగితే నేను ఎవరికి డబ్బులు ఇవ్వలేదని , అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేసి ఇల్లు మంజూరు చేశారని తెలిపారు. బేస్ మెంట్ లెవల్ వరకు ఇంటి పనులు పూర్తి కాగానే డబ్బులు కూడా పడ్డాయ అని లబ్ధిదారులు కలెక్టర్ కు చెప్పారు.నాకు పశువులు షెడ్ లేదని మంజూరు చేయమని కలెక్టర్ ని కోరడంతో వెంటనే డిఆర్డిఓ తో ఫోన్ లో మాట్లాడడం జరిగింది.త్వరలో షెడ్ మంజూరు చేయిస్తా అని హామీ ఇచ్చారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని , నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు జరుగుతున్నాయ , ఏఏ దశలో ఉన్నాయని , పనులు జరిగినంత వరకు ఫోటో కాప్చర్ పూర్తి చేశారా.. అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా ఇండ్లు పనులు వేగంగా పూర్తి చేయాలని ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సోదర భావంతో పండగలను జరుపుకోవాలి-తూప్రాన్ సిఐ రంగాకృష్ణ




**తూప్రాన్ సెప్టెంబర్ 1 (మన వార్తా ప్రతినిధి)** హిందూ, ముస్లింలు సోదర భావంతో పండగలను శాంతియుతంగా జరుపుకోవాలని తూప్రాన్ సిఐ రంగాకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం తన కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హిందువులకు సంబంధించి వినాయక నవరాత్రులు, నిమజ్జనాలు అలాగే ముస్లింలకు సంబంధించి మీలాద్ -ఉన్ -నబి వేడుకలు ఒకే రోజు రావడంతో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే ముందు చూపుతో ముస్లిం మత పెద్దలను పండగ ను ఈనెల 14న జరుపుకోవాలని సూచించినట్లు సీఐ తెలిపారు. తన ప్రతిపాదనకు ముస్లింలు అంగీకరించి సెప్టెంబర్ 14న మిలాద్ -ఉన్ -నబి పండుగను జరుపుకుంటామని తెలపడం సంతోషకరమన్నారు. ఇలాగే సోదర భావంతో హిందూ, ముస్లింలు మెలిగితే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగవన్నారు.

### సమీక్ష సమావేశంలో పాల్గొన్నఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య ,టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు...




**హనుమకొండ సెప్టెంబర్ 01(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ లోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు తెగలు కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య అధ్యక్షతన ఎస్సీ,ఎస్టీ రూల్ అఫ్ రిజర్వేషన్,బ్యాక్ లాగ్ వేకెన్సీస్ మరియు రోస్టర్ పట్టిక పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఈ సందర్భంగా బ్యాంకు సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఎస్సీ%ఉ%ఎస్టీ కమిషన్ చైర్మన్ కి రవీందర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన అనంతరం బ్యాంక్ టర్నోవర్,బ్యాంకు అబివృద్ధి మరియు రిజర్వేషన్ నియమాకలపై ఖాళీల భర్తీపై మరియు పదోన్నతులపై వారికి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జన్ను మహేందర్ ఎల్ డి ఎం హనుమకొండ సీఈవో వజీర్ సుల్తాన్,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నీలా దేవి,రాంబాబు నాయక్,లక్ష్మీనారాయణ,శంకర్,ప్రవీణ్,ఎల్ఎండీ జిఎం లు ఉషా శ్రీ, పద్మావతి,డిజిఎం లు అశోక్, ఏజీఎం లు రాజు,మధు,స్రవంతి, కృష్ణమోహన్,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని అంబేద్కర్ బాటలో పయాణించాలి



**-దళితుల ఆభ్యునతికి రౌతు రమేష్ కృషి...**

**-రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య....**

**హసన్ పర్తి సెప్టెంబర్ 01(మనవార్త ప్రతినిధి):**రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన ప్రశ్నించే తత్వాన్ని అలవార్చుకొవాలని, దళితుల ఆభ్యునతికి రౌతు రమేష్ కృషి మరువలేనిదని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల సమీపంలోనిఎర్రగట్టు గుట్ట బాలాజి గార్డెన్ లో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ విద్యుత్ ఉద్యోగానికి పదవి విరమణ,సన్మాన సభ జరిగింది.ఈ సభకు ముఖ్యాఅథిదిగా హజరైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య రౌతు రమేష్, ప్రమీల దంపతులను సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తరతరాలుగా బానిసత్వం లో మునిగిపొయిన ఎస్సీఎస్టీ ల విముక్తికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జీవితాంతం పొరాటం చేశారన్నారు.ప్రశ్నించే తత్వం లేకపొతే సమాజ మనుగడలేదన్నారు.చదువే సమాజ మార్పు కు దోహదం చేస్తుందన్నారు.మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి రౌతు రమేష్ ఎదిగివచ్చాడన్నారు. డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ వామపక్ష భావజాలం తో విద్యార్థి ఉద్యమ నాయకుడిగా రౌతు రమేష్ జీవితం మొదలు పెట్టి జర్నలిస్టు గా,ఉద్యోగిగా పని చెస్తునే దళిత ఉద్యమం లో క్రియాశీల కంగా పనిచెస్తున్నాడన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి,రేణికుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్,రాముబాబు నాయక్,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,వివిధ సంఘాల నాయకులు పాల్గోని రౌతు రమేష్ ను ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నమీండ్ల శ్రీనివాస్,డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కేయూ జెఎసి చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, జాతీయ మాల మహానాడు జిల్లా నాయకులు తదితరులు పాల్వోన్నారు.

## విద్యార్థి దశ చాలా కీలకమైంది...

**-ఇప్పుడు కష్టపడితేనే మంచి భవిష్యత్తు...**

**-విద్యార్థులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

విద్యార్థి దశ చాలా కీలకమైందని , ఇప్పుడు ఎంత కష్టపడితే అంత మంచి భవిష్యత్తు ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమ వారం రోజు భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్ ని కలెక్టర్ ఆకస్మిక



తనిఖీ చేశారు. స్కూల్ అటెండన్స్ రిజిస్టర్ పరిశీలించారు. స్కూల్ లో ఎంత మంది టీచర్స్ విధులకు హాజరయ్యారని , ఈరోజు ఎంత మంది విధులకు హాజరు అయ్యారని , ఎంత మంది హబ్సెంట్ అయ్యారు రిజిస్టర్ ను పరిశీలించారు. పదవ తరగతి లో విద్యార్థుల సంఖ్య ఎంతమంది ఉన్నారని అని అడిగి తెలుసు కున్నారు. 10 వ తరగతి చదువు తున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. రోజు భోజనం బాగుంటుందా , మెనూ ప్రకారం పెడుతున్నారా..లేదా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. గణితంలో విద్యార్థుల చేత లెక్కలు చేయించారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను రావట్టారు. రోజు విద్యార్థులకు గణితం లెక్కలు అర్థం అయ్యేలా చెప్పడంతో పాటు రోజు బోర్డ్ మీద లెక్కలు వేసి ప్రాక్టీస్ చేయిస్తున్న మ్యాథ్స్ టీచర్ యాదగిరి ని సన్మానించారు. ఈ స్కూల్ లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని , విద్యార్థులు ఆడుకోవడానికి గ్రౌండ్ కూడా ఉందని , ప్రైవేట్ స్కూల్ లో ఇలాంటి సౌకర్యాలు లేవన్నారు. కాబట్టి విద్యార్థులు కూడా మీ గ్రామంలో తోటి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ అయ్యేలా చూడాలని సూచించారు టీచర్లు కూడా గ్రామంలో పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పెరిగేలా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సాగుకు సరిపడా యూరియా ఎరువులు సిద్ధం



**-రేక్ పాయింట్ కు చేరిన 1000 టన్నుల యూరియా...**

**-మరో రెండు రోజుల్లో... 1000 టన్నుల కేటాయింపు....**

**- డిసిసి అధ్యక్షులు తూ కుంట నర్సారెడ్డి....**

**గజ్వేల్ సెప్టెంబర్ 01 మన వార్త ప్రతినిధి** సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీల కృషి ఫలితంగా సిద్దిపేట జిల్లాకు 2వేల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించిందని, ఇందులో భాగంగానే సోమవారం గజ్వేల్ రేక్ పాయింట్ కు 1000 టన్నుల యూరియా చేరిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. అయితే యూరియా ఎరువులు పక్కదారి పట్టకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా, ప్రత్యేక నిఘా కొనసాగిస్తుండగా, ఇందుకు రైతులు సహకారం అందించాలని కోరారు. అవసరం ఉన్న మీరకే రైతులు యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. ఇక యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఎరువుల సమస్యను దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# వేపలగడ్డలో సిపిఎం ఆధ్వర్యంలో నాట్లు వేసి నిరసన



**కొత్తగూడెం సెప్టెంబర్ 1 (మనవార్త ప్రతినిధి)** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ వేపలగడ్డ గ్రామంలో సైడ్ డ్రైనేజీ సమస్యలపై ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాట్లు వేసి నిరసన తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో సైడ్ కాలువల్లో చెత్త, సిల్ట్ పేరుకుని నీరు నిలిచిపోయి రోడ్లపైకి చేరింది. చిత్తారి వెంకటప్పయ్య ఇంటి దగ్గర మురికినీరు రోడ్డుమీద చేరి బురదమయంగా మారడంతో రోడ్డు నాట్లు వేసే పొలంలా తయారైందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలో మాట్లాడిన నాయకులు గ్రామంలో తక్షణమే సరైన డ్రైనేజీ నిర్మాణం చేయాలని, యాకన్న ఇంటి నుండి బొల్లు సోమయ్య ఇంటివరకు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, బీచింగ్ పౌడర్ చల్లాలని, దోమల మందు పిచికారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యుడు బచ్చలకూర శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యుడు ఉడుగుల శ్రీకాంత్, కసనబోయిన యాకన్న, కసనబోయిన లింగయ్య, గ్రామ పెద్దలు చిత్తారి వెంకటప్పయ్య, కొంపెల్లి ఉప్పలయ్య, నూకల అశోక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధి వినాయక యూత్ అన్నదాన కార్యక్రమం....



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండలం అంకుసాపూర్ శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇటీ అన్నదాన కార్యక్రమం ఘనంగా విజయవంతంగా నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అలాగే వినాయకునికి పెద్ద పూజలు చేశారు. ఇటీ అన్నదానానికి సహకరించిన మోహన్ రెడ్డి, పుష్ప, దంపతులకు శ్రీ సిద్ధి వినాయక యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# సీసీ కెమెరాల నిఘానిడలో కొడకండ్ల గ్రామం

**కుకునూరుపల్లి సెప్టెంబర్ 01 మన వార్త ప్రతినిధి** నూతనంగా ఏర్పాటుచేసిన 16 సీసీ కెమెరాలను గజ్వేల్ ఏసిపి నరసింహులు, తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులతో కలసి కలిసి ప్రారంభించారు కొడకండ్ల గ్రామంలో 16 సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రజా ప్రతినిధులను ప్రజలను అభినందించిన గజ్వేల్ ఏసిపి నరసింహులుసీసీ కెమెరాలు లేని గ్రామాల వారు కొడకండ్ల గ్రామస్తులను ఆదర్శంగా తీసుకుని సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని సూచించారు ఈ సందర్భంగా ఎసిపి నరసింహులు, మాట్లాడుతూ గజ్వేల్ డివిజన్ పరిధిలోఅన్ని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు వివిధ సంఘాల నాయకులు సహకరించాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నచోట నేరస్తులు నేరం చేయడానికి వెనుకడుగు వేస్తారని చెప్పారు. ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ రక్షణ కల్పించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో ముఖ్యమైన కేసులు చేదించడం జరిగిందన్నారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా అవసరం మీదకే ఉపయోగించుకోవాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం చాలా ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా యువకులు విద్యార్థులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. వారి ప్రవర్తనలో ఏమైనా మార్పు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలిపారు. గ్రామంలో ఏవైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100 కాల్ చేసి తెలపాలని సూచించారు ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూమయ్య, మాజీ ఎంపీటీసీలు అంజయ్య, అశోక్, మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సోలార్ హైమాస్ లైట్ అండ్ ప్రారంభించిన బిజెపి నాయకులు...



**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 1 (మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట గ్రామంలో ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే అంగన్వాడి భవనం, మంజూరు చేయడం జరిగిందని, మండల కేంద్రంలో ఓ మిని ఫంక్షన్ హాల్ కావాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు తెలిపారు, అదేవిధంగా సోలార్ హైమాస్ లైట్ ను కూడా శంకరంపేట గ్రామంలో ఏర్పాటు చేసే ప్రారంభించడం జరిగిందని తెలిపారు అడగగానే నిధులు మంజూరు చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మల్లారెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు మంజుల, మేడి శ్రీను, ఆకుల రాజు, నిద్రబోయిన స్వామి, యాచం వెంకన్న, మూర్తి శంకర్, శ్రీశైలం, కిషోర్, యాదగిరి, వెంకట రాములు, శేకులు, ప్రకాష్, కిషన్, గంగులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం కలెక్టర్ సందీప్ కుమార్



**-మొత్తం 126 దరఖాస్తుల రాక....**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 01 ( మన వార్త ప్రతినిధి)** ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 126 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 37, హౌసింగ్ శాఖకు 20, డీఆర్డీఓకు 10, జిల్లా విద్యాధికారికి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా ఉపాధి కల్పన అధికారికి 7 చొప్పున, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి 5, ఎస్డీసీ, ఎస్పీ ఆఫీస్ కు 4 చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, సెస్ కార్యాలయానికి 3 చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఏ డీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా ఉద్యానవన అధికారికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఈఈ మిషన్ భగీరథ, సబ్ రిజిస్టర్ సిరిసిల్ల, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీస్, ఎంపీడీఓ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట కోసిన వెంటనే సర్వే చేస్తాం

**-నాపై అసత్య ప్రచారం చేస్తున్నారు........**

**దేవరకద్ర,సెప్టెంబర్01(మన వార్త ప్రతినిధి)** అనారోగ్య కారణ వలన 30తేది న రాలేకపోయను వరి పంట కోసిన వెంటనే సర్వే చేస్తానని,లేకుంటే రెండు మూడు రోజులు వర్షాలు తగ్గిన వెంటనే కొలతలు చేస్తానని చెప్పిన నాపై అసత్య ప్రచారం చేశారని మదనాపురం మండలం సర్వేయర్ సుచరిత వాపోయారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో ఒక ప్రకటనలో వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కొన్నూరు గ్రామ శివారులోని సర్వేనెంబర్ 402 అర్జిదారులు మీసేవ లో 7/8/2025 అర్జీ చేసుకున్నారు. పరిశీలించి 30వ తేదీన కొలతలు కోసం నోటీసులు పంపించాను అని తెలిపారు. 29తేది రోజు జ్వరం జలుబు అనారోగ్య కారణంగా నేను రాలేకపోయానని కోరారు. రెండు మూడు రోజుల్లో సర్వే కొలతలు చేస్తానని చెప్పిన వినకుండా నాపై అసత్య ప్రచారం న్యూస్ పేపర్లో, సోషల్ మీడియాలో అసత ప్రచారం చేశారు. కావున వెంకటేశ్వర్లు మన్నెం వెంకటయ్య కృష్ణయ్య మొగిలి పద్మమ్మ ఆంజనేయులు అర్జీదారులపై పరువు నష్టం చర్యలు తీసుకోవాలని మండల తహసీల్దార్ ను వినతి పత్రం ద్వారా వారు కోరారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది

**-మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి....**
**-మెదక్ చేగుంట రహదారిపై ధర్నా రాస్తారోకో భారీగా నిలిచిపోయిన వాహనాలు.....**
**-సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు...**
**-తీవ్ర ఉద్రుక్తత తోపులాటలో కిందపడ్డ మహిళా కానిస్టేబుల్ ....**
**-మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని స్టేషన్ కు తరలించిన పోలీసులు .....**

**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 1 (మన వార్తా ప్రతినిధి)** కాళేశ్వరం ప్రాజెక్టు మీద కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తూ కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పజెప్పడాన్ని నిరసిస్తూ సోమవారం మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి కాళేశ్వరం నీళ్లతో అభిషేకం చేశారు అనంతరం మెదక్ చేగుంట రహదారిపై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులతో కలిసి గంటపాటు రాస్తారోకో ధర్నా చేపట్టారు బిఆర్ఎస్ కార్యకర్తలు కొందరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నిస్తుండగా స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ సిబ్బందితో కలిసి అడ్డుకోవడంతో పోలీసులకు కార్యకర్తలకు మధ్య తోపులాట జరగడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది తోపులాటలో మహిళా కానిస్టేబుల్ ఒకరు కింద పడిపోయారు రోడ్డుపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు, గంటపాటు జరిగిన ధర్నా రాస్తారోకో తో కిలోమీటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారు ఒక చేపట్టారు, అనంతరం పద్మా దేవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర జరుగుతుందని, కాళేశ్వరం నీళ్లను బనకచర్ల కు తీసుకు వెళ్లడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుకు తొత్తుగా మారి కాళేశ్వరం నీళ్లను ఆంధ్రకు తరలించే కుట్ర చేస్తున్నారన్నారు, కేవలం కాళేశ్వరంపై నెపంతోనె మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు కృంగిపోయాయని వాటిని సరిచేసుకుంటే సరిపోయేదని, నేపంతో కుట్ర చేసి కమిటీ వేసి కమిటీ రిపోర్టులు రాకముందే కాంగ్రెస్ నాయకులే రిపోర్టు తయారుచేసి బి ఆర్ ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తుందని గోష్ కమిటీ కి మాజీ మంత్రి హరీష్ రావు సమాధానం చెప్పి అన్ని రిపోర్టులు ముందు పెట్టడం జరిగిందని, ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నప్పటికీ జీవోలను అసెంబ్లీ ముందు పెడితే మాట్లాడకుండా మంత్రులు అడ్డుకున్నారని ఆమె తెలిపారు, కాళేశ్వరం ప్రాజెక్టు విషయాన్ని సాక్షాలతో సహా హరీష్ రావుగోష్ కమిటీ ముందు ఉంచినప్పటికీ కుట్ర పూరితంగా మాత్రమే కేసును కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ కి అప్పజెప్పడం జరిగిందని తెలంగాణ ప్రజలను రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడం కోసమే రాష్ట్రా రైతాంగానికి నీళ్లు ఇవ్వకుండా కుట్ర జరుగుతుందని అన్నారు, కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతాంగాన్ని ఆదుకోవడం కోసం రైతుబంధు, రైతు బీమా, ఇవ్వడంతోపాటు రైతుల కళ్ళలో సంతోషం చూడడానికి గోదావరి నీళ్లతో రైతుల కాళ్లు కడిగిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనీసం యూరియా కూడా దొరకకుండా చేస్తుందని అన్నారు, తెలంగాణ ప్రజలు ఇప్పుడు కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు కాబట్టి కెసిఆర్ ను బదనాం చేసి బురదజల్లే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీపై ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబుకు తొత్తుగా మారి తెలంగాణ నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లే విధంగా కుట్రలు పన్నుతున్నారని ఆమె మండిపడ్డారు, టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో రైతులకు ఏనాడు యూరియా కొరత లేదని, ఈ కార్యక్రమంలో మెదక్ రామయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్లు పల్లె జితేందర్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, రామాయంపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, రామయంపేట చిన్న శంకరంపేట సొసైటీ చైర్మన్లు అంజిరెడ్డి, బాధే చంద్రం, ఎంపీపీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ప్రసాద్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, శ్రీనివాస్ రెడ్డి, పడాల శ్రీనివాస్, మైలారం బాబు, బట్టి జగపతి, గంగా నరేందర్, కుమార్ గౌడ్,మామిళ్ల ఆంజనేయులు,రాజు యాదవ్, ఉమామహేశ్వర్, సుధాకర్ నాయక్, శ్యాములు, ఐలయ్య, బాగా రెడ్డి, లక్ష్మణ్, సుజాత, ప్రభావతి, తో పాటు ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



# కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**కల్వకుర్తి. సెప్టెంబర్ 1 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కల్వకుర్తి నాగర్ కర్నూల్ జిల్లా జి. జె. సి. కల్వకుర్తిలో ఈరోజు నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో కాలేజీ ప్రిన్సిపాల్ బి. రామ్ రెడ్డి కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. కళాశాలలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి మాట్లాడుతూ అత్యధిక విద్యార్థుల నమోదు పాస్ పర్సెంటేజీతో ప్రభుత్వ జూనియర్ కళాశాల కల్వకుర్తి ముందుందని ,విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కళాశాల లెక్చరర్స్ తల్లిదండ్రులు గౌరవాన్ని పెంచాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సోషల్ మీడియా మోజులో పడి చదవడం నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులను కోరారు.

# పెళ్లి కబురు చెప్పిన నారా రోహిత్



టాలీవుడ్లో కాస్త వయసు ఎక్కువైనా ఇంకా పెళ్లి చేసుకోకుండా ఉన్న కథానాయకుల్లో నారా రోహిత్ ఒకడు. ఐతే కొన్ని నెలల ముందే పెళ్లి దిశగా అతను అడుగులు వేశాడు. తనతో ప్రతినిధి-2 సినిమాలో కలిసి నటించిన సిరి లెల్లా అలియాస్ శిరీషతో అతను గత ఏడాది నిశ్చితార్థం చేసుకున్న సంగతి తెలిసిందే. కానీ పెళ్లి గురించి మాత్రం ఏ సమాచారం లేదు. తన కొత్త చిత్రం సుందరకాండ ప్రమోషన్లలో భాగంగా గుంటూరు పర్యటనకు వెళ్లిన అతను.. తన వివాహం గురించి అప్‌డేట్ ఇచ్చాడు.తన పెళ్లి ఈ ఏడాదే ఉంటుందని రోహిత్ వెల్లడించాడు. అక్టోబరు లేదా నవంబరులో తాను శిరీషను పెళ్లాడతానన్నాడు. శిరీష ప్రతినిధి-2 తర్వాత వేరే సినిమాలు ఎందులోనూ నటించలేదు. సుందరకాండలో ఆమె చిన్న క్యామియో చేసింది. ప్రతినిధి-2 కోసం పని చేస్తున్న సమయంలోనే వీరి మధ్య పరిచయం ప్రేమగా మారింది. ఆ సినిమా విడుదల తర్వాత కొంత కాలానికే వీరి నిశ్చితార్థం జరిగింది. కొన్నేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉన్న రోహిత్.. గత ఏడాదే రీఎంట్రీ ఇచ్చాడు. ప్రతినిధి-2, భైరవం చిత్రాలు అతణ్ని నిరాశకు గురి చేసినప్పటికీ.. సుందరకాండ ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. ఇందులో కామెడీకి ప్రేక్షకులు బాగానే కనెక్ట్ అవుతున్నారు. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ కావడంతో వీకెండ్లో కుటుంబ ప్రేక్షకుల నుంచి ఈ సినిమాకు మంచి స్పందనే వచ్చింది. ఐతే వారాంతం తర్వాత సినిమా నిలబడే పరిస్థితి కనిపించడం లేదు. మలయాళ అనువాద చిత్రం కొత్త లోక దీన్ని డామినేట్ చేసే సంకేతాలు కనిపిస్తున్నాయి. సుందరకాండ తర్వాత రోహిత్ కొత్త చిత్రం ఏదీ ఇంకా ఖరారవ్వలేదు. పెళ్లి తర్వాతే అతను కొత్త చిత్రాన్ని మొదలుపెట్టేలా ఉన్నాడు.

# సైలెంటుగా


## సినిమా చుట్టేస్తున్న వర్మ



'శివ'తో మొదలుపెట్టి రామ్ గోపాల్ వర్మ అనే దర్శకుడు కెరీర్లో తొలి రెండు దశాబ్దాల్లో ఎంత గొప్ప సినిమాలు తీశాడో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. తొలి సినిమా తర్వాత బాలీవుడ్లోకి అడుగు పెట్టి రంగీలా, సత్య, రాత్, కంపెనీ, సర్కార్ లాంటి చిత్రాలతో సంచలనం రేపాడు. కానీ అక్కడ కొన్ని ఫ్లాపుల తర్వాత టాలీవుడ్‌కు తిరిగొచ్చి నాసిరకం సినిమాలు తీసి తన అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేశాడు. ఒక దశలో బి-గ్రేడ్, పోర్న్ సినిమాలు.. పొలిటికల్ ప్రాపగండీ చిత్రాలు స్థాయికి పడిపోయిన వర్మను చూసి జాలిపడడం తప్ప ఏమీ చేయలేకపోయారు ఫ్యాన్స్. ఇలాంటి సినిమాలు తీస్తున్నారేంటి అని ఎవరైనా అడిగితే.. నచ్చితే చూడండి లేదంటే లేదు, నాపై అంచనాలు పెట్టుకోవడం మీ తప్పు అంటూ విడ్డూరమైన ప్రశ్నలు వేసి తన అభిమానులను పూర్తిగా దూరం చేసుకున్నాడు వర్మ. ఇక మళ్లీ వర్మ సినిమా కోసం థియేటర్లకు ఎవ్వరూ వెళ్లరనే ఫీలింగ్ కలిగించాయి చివరగా ఆయన చేసిన కొన్ని చిత్రాలు. ఐతే ఈ మధ్య వర్మకు జ్ఞానోదయం కలిగి.. తాను చేసిన తప్పులకు సారీ చెప్పి, ఇకపై మంచి సినిమాలే తీస్తానంటూ ఒక నోట్ రిలీజ్ చేయడం గుర్తుండే ఉంటుంది. ఆ సమయంలోనే ఆయన 'సిండికేట్' అనే భారీ చిత్రాన్ని అనౌన్స్ చేశాడు. కానీ తర్వాత ఆ సినిమా గురించి ఏ అప్‌డేట్ లేదు. ఐతే ఆ చిత్రాన్ని మొదలుపెట్టడానికి ముందే వర్మ సైలెంటుగా ఓ సినిమాను చుట్టేస్తున్నాడు. ఒకప్పుడు తాను అనేక ప్రయోగాలు చేసిన హార్రర్ జానర్లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు.

# మదరాసికి అప్ కమింగ్..

## ఇప్పుడు మోస్ట్ వాంటెడ్



సప్తసాగరాలు దాటి సైడ్ ఏ, బిలు కమర్షియల్ గా తెలుగులో పెద్దగా ఆడకపోయినా హీరోయిన్ రుక్మిణి వసంత్ కు ఇక్కడ మంచి ఫాలోయింగ్ వచ్చింది. కాకపోతే తర్వాత చేసిన సినిమాలన్నీ టపా కట్టేయడంతో రేస్ లో కొంచెం వెనుకబడింది. ఒకటి రెండు కొంచెం బాగానే ఆడినా అవి హీరోల ఖాతాలోకి వెళ్లిపోవడంతో సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తోంది. శివ కార్తికేయన్ హీరోగా నటించిన మదరాసి సెప్టెంబర్ 5 విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో రుక్మిణి వసంత్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కళ్ళు తిప్పుకునే కాస్ట్యూమ్ తో ప్రత్యేకంగా రావడం అభిమానులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ మదరాసి చేసే సమయానికి రుక్మిణి వసంత అప్ కమింగ్ హీరోయిన్ అని, కానీ ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ %-% ప్రశాంత్ నీల్ మూవీ, యష్ టాక్సిక్, రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 ఇలా అన్నింటిలో తనే ఉంటూ మోస్ట్ వాంటెడ్ అయిపోయిందని కితాబిచ్చారు. ఆయన అన్నది నిజమే. ఫ్లాపులే ఎక్కువగా ఉన్నప్పటికీ అవకాశాలను రాబట్టుకోవడంలో రుక్మిణి వసంత్ వెనుకబడలేదు. ముఖ్యంగా తారక్ సరసన డ్రాగన్ (ప్రచారంలో ఉన్న టైటిల్) చాలా పెద్ద బంపరాఫర్ అని చెప్పాలి. శాండల్ వుడ్ నుంచి వచ్చి క్రేజీ ఆఫర్ దక్కించుకోవడం మాటలు కాదు. కాకపోతే ఇప్పుడు సక్సెస్ తనకు చాలా కీలకం. మదరాసి అసలే మన దగ్గర తక్కువ బజ్ తో విడుదలవుతోంది. దర్శకుడు మురుగదాస్ సక్సెస్ లో లేకపోవడం ఓపెనింగ్స్ మీద ప్రభావం చూపించేలా ఉంది. అమరన్ బ్లాక్ బస్టర్ తర్వాత శివ కార్తికేయన్ చేసిన సినిమా కావడంతో ఆడియన్స్ లో ఆసక్తి లేకపోలేదు. మరి రుక్మిణి వసంత్ కు ఇందులో మొక్కుబడి హీరోయిన్ క్యారెక్టర్ దక్కిందా లేక నటనకు స్కోప్ ఉందానేది వేచి చూడాలి. మాములుగా మురుగదాస్ సినిమాల్లో కథానాయికకు ప్రాధాన్యం ఉంటుంది. ఒకవేళ రుక్మిణి వసంత్ కు అంత స్కోప్ దక్కి ఉంటే మంచిదే. శుక్రవారం తెలుతుందిగా. చూద్దాం.


# వుమెన్స్ వరల్డ్ కప్-2025 విజేత




## - భారీగా ప్రైజ్‌మని ప్రకటించిన ఐసీసీ..!

త్వరలో ప్రారంభం కానున్న ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్-2025 విజేతకు భారీ ప్రైజ్‌మనీ ఇవ్వనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. ఈసారి చాంపియన్‌గా నిలిచే జట్టుకు ఏకంగా 4.48 మిలియన్ డాలర్లు (సుమారు రూ.39.55కోట్లు) ఇవ్వనున్నట్లు వెల్లడించింది. గత ఎడిషన్‌లో ప్రైజ్‌మనీ 1.32 మిలియన్ డాలర్లు (రూ.11.65కోట్లు) ప్రైజ్‌మనీ కంటే దాదాపు నాలుగు రెట్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ 13వ ఎడిషన్‌లో మొత్తం ఎనిమిది జట్లు బరిలోకి దిగనున్నాయి.మెన్స్ టీమ్ కంటే ఎక్కువగా..ఈ టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ 13.88 మిలియన్ యూఎస్ డాలర్ల (సుమారు రూ.122.5కోట్లు). ఇది 2022లో న్యూజిలాండ్‌లో జరిగిన చివరి ప్రపంచ కప్ (3.5 మిలియన్ డాలర్లు అంటే రూ. 31 కోట్లు) కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. ఈ ప్రైజ్‌మనీ 2023 మెన్స్ ప్రపంచ కప్ (10 మిలియన్ డాలర్లు అంటే రూ. 88.26 కోట్లు) కంటే కూడా ఎక్కువ కావడం విశేషం. 2023లో మెన్స్ వన్డే ప్రపంచ కప్ విజేత జట్టు ఆస్ట్రేలియాకు రూ.33.31 కోట్ల ప్రైజ్‌మనీ అందుకోగా.. రన్నరప్‌గా నిలిచిన భారత్‌కు రూ.16.65 కోట్లు దక్కాయి. మహిళల వన్డే ప్రపంచ కప్ విజేత మొత్తం దీని కంటే చాలా ఎక్కువ. అయితే, ఐసీసీ వుమెన్స్ వరల్డ్ కప్ ప్రైజ్‌మనీ పెంచడం వెనుక ప్రధాన ఉద్దేశం వుమెన్స్ క్రికెట్‌కు సైతం ప్రజాదరణ కల్పించడంతో పాటు పరుషులతో పాటు సమానంగా గౌరవం ఇవ్వడమే.ఎవరికి ఎంత ప్రైజ్‌మనీ..ఈ సారి వుమెన్స్ వరల్డ్ కప్‌లో విజేత జట్టుకు 4.48 మిలియన్ డాలర్లు (రూ.39.55 కోట్లు) ఇవ్వనుండగా.. రన్నరప్‌గా నిలిచే జట్టుకు 2.24 మిలియన్ డాలర్లు (రూ.19.77 కోట్లు) ఇవ్వనుంది. ఇక సెమీఫైనల్‌లో ఓడిన పోయిన జట్లకు ఒక్కొక్కరికి 1.12 మిలియన్ డాలర్లు (రూ.9.89 కోట్లు) ఇస్తారు. గ్రూప్ దశలో గెలిచిన జట్లకు ఒక్కో మ్యాచ్‌కు 34,314 డాలర్లు (రూ.30.29 లక్షలు).. ఐదు, 6వ స్థానాల్లో నిలిచే జట్లకు రూ.62లక్షల వరకు.. 7వ, 8వ స్థానాల్లో నిలిచిన జట్లకు రూ. 24.71లక్షలు.. టోర్నీలో పాల్గొనే అన్ని జట్లకు రూ. 22లక్షలు ఐసీసీ ఇవ్వనుంది.

# వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో ముగిసిన సాత్విక్



## -జోడీ పోరాటం సెమీస్‌లో ఓటమి...

పారిస్: ప్రతిష్టాత్మక బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత పోరాటం ముగిసింది. ఈ టోర్నీ బరిలో ఉన్న ఏకైక భారత డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి సెమీస్‌లో ఓటమి పాలయ్యారు. శనివారం అర్ధరాత్రి జరిగిన సెమీఫైనల్‌లో సాత్విక్ జోడీ.. 19-21, 21-18, 12-21తో 11వ సీడ్ చైనా ద్వయం చెన్ బొయాంగ్-లి యి చేతిలో పరాభవం పాలైంది. క్వార్టర్స్‌లో సాధికారక ఆటతీరుతో మలేషియా స్టార్ షట్లర్లకు షాకిచ్చిన భారత ఆటగాళ్లు.. సెమీస్‌లో మాత్రం ఆ జోరును చూపించడంలో విఫలమయ్యారు. తొలి గేమ్‌ను భారత జోడీ 9-3 ఆధిక్యంతో దూకుడుగానే ఆరంభించింది. కానీ ఆ తర్వాత చేసిన స్వయంకృతాపరాధాలకు తోడు చైనా షట్లర్లు ఒక్కో పాయింట్ దక్కించుకుంటూ వెళ్లి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. రెండో గేమ్‌లో విరామ సమయానికి భారత జోడీ 11-9తో ఆధిక్యంలో నిలిచినా ఆ తర్వాత మళ్లీ తడబాటుకు గురైంది. అయితే సాత్విక్ వరుస స్మాష్‌లతో గేమ్‌ను భారత్ వైపునకు తిప్పడంతో ఆట మూడో గేమ్‌కు వెళ్లింది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో చైనా జోడీ దూకుడు పెంచింది. భారత షట్లర్లపై ఎదురుదాడికి దిగిన చైనా జంట.. ఒక దశలో 9-0తో ఆధిక్యం సాధించింది. సాత్విక్ కొద్దిగా పోరాడినా చివరికి చైనా ద్వయం 21-12తో గేమ్‌ను ముగించి ఫైనల్ చేరింది. కాగా వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో సాత్విక్, చిరాగ్‌కు ఇది రెండో పతకం. 2022 (జపాన్)లోనూ వీళ్లిద్దరూ కాంస్యం నెగ్గారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# వినాయక యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...




**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సంజీవవ నగర్ ఏరియాలో గల వినాయక యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో సోమవారం రోజు సాయంత్రం గణపతి మండప ఆవరణలో మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 30 నుంచి 40 మంది మహిళలు తమ తమ ముగ్గుల పోటీల ప్రదర్శనలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన ప్రధామ బహుమతి పెంట మహేశ్వరి , ద్వితీయ బహుమతి వైకుంఠాపురం కవిత , తృతీయ బహుమతి వంగ శిరిష , నాలుగవ బహుమతి పోకల రాణి , పోటీలలో గెలుపొందిన మహిళలకు శాలువాలతో సత్కరించి బహుమతి ప్రధానోత్సవాలు చేసిన వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో గోపరాజు. సచిన్ , చీకటిమల్ల. హరిబాబు , ఉదయ్ , నంగునూరు విజయ్ , విగ్రహ దాత పెంట గోపినాథ్ , పెంట ఉపేందర్ , వైకుంటపురం. యాదగిరి , వైకుంట పురం. రాజ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అన్నదాన కార్యక్రమం



**దేవరకద్ర,సెప్టెంబర్01(మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి గ్రామంలో పరమేశ్వర యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి దగ్గర అన్నదానం కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ప్రత్యేకమైన పూజలు సమర్పించుకొని అన్న ప్రసాదాన్ని భక్తులు చుట్టుపక్కల కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు.

# మట్టి తరలింపు కు అవసరమైన అనుమతులు పొందాలి



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్-01 ( మన వార్త ప్రతినిధి)** జిల్లా లో రైల్వే లైన్ నిర్మాణానికి మట్టి తరలింపు అవసరమైన అనుమతులు పకడ్బందీగా పొందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రైల్వే లైన్ నిర్మాణం కోసం తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామం చంద్రవాగు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి కేటాయింపు చేయగా ఇప్పటి వరకు 90 వేల 672 క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగిందని అన్నారు. సిరిసిల్ల లో రైల్వే స్టేషన్ నిర్మాణం, రైల్వే లైన్ నిర్మాణం కోసం సమీపంలో గల పాయింట్ నుంచి అవసరమైన మట్టి తరలింపు కేటాయింపు చేయాలని, దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మట్టి తరలింపు కు తగిన విధంగా సినరేజి చార్జిలు వసూలు చేయాలని అన్నారు. నిర్దేశిత కేటాయింపుల మేరకు మాత్రమే మట్టి తరలింపు జరగాలని, అదనంగా మట్టి తరలించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారి మూర్తి కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

# అక్రమ ఇటుక బట్టీల నిర్వహణపై ప్రజావాణిలో ఫిర్యాదు




**జమ్మికుంట, సెప్టెంబర్ 01(మనవార్త)** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ శివారులో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహణపై సోమవారం జమ్మికుంట తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన దొగ్గల ప్రకాష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ కి ఫిర్యాదు చేశాడు. మున్సిపల్ కు కూతవేటు దూరంలో ఉన్న మండలంలోని మడిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో జమ్మికుంట తాసిల్దార్ నుండి నాలా పర్మిషన్ తీసుకోకుండానే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చకుండా ఇటుక బట్టీల నిర్వహణ చేపడుతున్న విషయంపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ కి ఫిర్యాదు చేసినట్లు ప్రకాష్ తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు తెలిపారని అన్నారు.

# వేములవాడలో మహా గర్జన సన్నాహక సదస్సు

**-ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ....**

**వేములవాడ సెప్టెంబర్ 1 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో మహా గర్జన సన్నాహక సదస్సు జరిగింది. సడిమెల శోభా రాణి వికలాంగుల హక్కుల పోరాట కమిటీ



జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొని వికలాంగులకు పెన్షన్ 6000, వృద్ధులకు, వితంతులకు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులకు, డయాలసిస్ రోగులకు పెన్షన్ 4000 ఇవ్వాలని కండరాల క్షీణత కలిగినవారికి 15 వేల పెన్షన్ ఇవ్వాలని గతంలో కోరానని అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకుండా నేటికి 40 లక్షల పెన్షన్ దారులను మోసం చేస్తున్నారని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మాట తప్పుతున్న కాంగ్రెస్ పార్టీని నిందించవలసిన ప్రతిపక్ష నేత కేసిఆర్ మౌనంగా ఉంటున్నాడంటే దొరకు పెన్షన్ దారుల సమస్యలు అక్కర్లేదన్నట్టు ఫామ్ హౌస్ లో ఉంటు కెసిఆర్ దొంగ వ్యవహారాన్ని 40 లక్షల పెన్షన్ దారులు గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాదులో నిర్వహించే మహా గర్జన సభలో వేములవాడ నియోజకవర్గం నుండి పెన్షన్ దారులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీసి మరి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా మహా గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్ట రవి మాదిగ, ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, గుండ తామస్ మాదిగ, ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎనుగందుల బిక్షపతి మాదిగ, జింక శ్రీధర్ మాదిగ, సామర్ల ప్రతాప్ మాదిగ,సాహిత్య, దేవరాములు, దెయ్యాల నారాయణ మాదిగ, మరియు వికలాంగులు, వృద్ధాప్యలు, వితంతులు, బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన బహుజన సేన నాయకులు...



**వేములవాడ అర్బన్ సెప్టెంబర్ 1 (మన వార్త ప్రతినిధి )** వేములవాడ పట్టణంలో నిర్వహించిన మహా గర్జన సన్నాహక సభకు విచ్చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను బహుజన సేన రాజన్న సిరిసిల్ల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ వికలాంగుల, వృద్ధాప్య, ఒంటరి మహిళల మరియు బీడీ కార్మికుల పెన్షన్ పెంచాలని ఏర్పాటుచేసిన హక్కుల పోరాట సభకు విచ్చేసి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేయడం బహుజనులందరికి స్ఫూర్తిదాయకంగా అన్నారు భారతదేశంలో ఉన్న ప్రజలందరికీ సమాన న్యాయం జరగాలని 30 సంవత్సరాల పాటు వారు సాగించిన పోరాటం మరువలేనిదని, ఎంతోమంది యువతకు ప్రభుత్వం నుండి వచ్చే ఫలితాలు సమానంగా ఉండుటకు వారు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు అలాగే రాబోయే తరాలకు మార్గదర్శకులుగా మందకృష్ణ మాదిగ నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు జింక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సాగర్, నేదూరి రాజు, లక్కె దినాకర్, నేదురి శ్రీకాంత్, అలువాల రాము, ఆరెల్లి రాజు, మల్లారం హరీష్, బహుజన సేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట ఫిషర్ మెన్ (కాంగ్రెస్) అధ్యక్షులుగా పిట్టల సతీష్ నియామకం



**జమ్మికుంట, సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):** ఇల్లందకుంట ఫిషర్మెన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గా పిట్టల సతీష్ ను నియమించినట్లు జిల్లా ఫిషర్ మెన్(కాంగ్రెస్) చైర్మన్ బండి మల్లేష్ తెలిపారు. మండల కేంద్రంలో గల శ్రీ సీతారాముల కళ్యాణం మండపం ప్రాంగణంలో నూతన మండల అధ్యక్షులుగా నియామకమైన సీతంపేట గ్రామానికి చెందిన పిట్టల సతీష్ ను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి మల్లేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఫిషరిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముదిరాజ్ లకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తుందని అన్నారు. మండల కేంద్రంలో గల అన్ని గ్రామాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు సతీష్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైస ఎల్లయ్య, తుపాకుల ఐలకొమరయ్య, కట్ల కుమారస్వామి, బురుగుల రాజు ,పాశం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాత ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలి



**జమ్మికుంట, సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):** జీపీఎఫ్ విధానాన్ని రద్దు చేసి సిపీఎస్ విధానాన్ని అమలు చేయడం వల్ల పెన్షన్ విధానాన్ని కోల్పోతున్నామని నిరసిస్తూ విధులు సమయం పూర్తి అయ్యాక సోమవారం మున్సిపల్ అధికారులు నల్లబ్యాడ్జీలతో శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ వాణి, వార్డు ఆఫీసర్ లక్ష్మీ నారాయణలు మాట్లాడుతూ 2004 యాక్ట్ ప్రకారంగా కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేయాలి. సిపిస్ చేయడం వల్ల పెన్షన్ స్కీమ్ విధానాన్ని తాము కోల్పోతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, శ్రీనివాస్, టీ పి బి ఓ దీపిక,జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం



**-ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంగతుర్తి రవి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి,సెప్టెంబర్ 1, మనవార్త.** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి.మండపాల్లో భక్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో పీర్జాదిగూడ అభివృద్ధి మరింత వేగంగా సాగాలి. ప్రజలతో కలిసి పనిచేస్తేనే సమాజం ముందుకెళ్తుంది. యువత సమాజ సేవలో, అభివృద్ధి మార్గంలో ముందుండాలి. పర్యావరణాన్ని కాపాడుతూ, పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలి అని అన్నారు. అలాగే మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, శుభ్రత పై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల వాసులు,యువకులు, సంఘ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ముద్దసాని రమేష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు...



**కరీంనగర్,సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):** శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీ సి జేఏసీ నాయకులు రమేష్ రెడ్డి కి పూల బొకెలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.విద్యాసంస్థలు స్థాపించి పేద మధ్యతరగతి విద్యార్థులకు వేలాది మందికివిద్యను అందించిన విద్యా ప్రదాత రమేష్ రెడ్డి ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది భవిష్యత్తుకు బాటలు వేసిన విద్యా ప్రదాత శ్రీ రమేష్ రెడ్డి తెలిపారు.అనంతరం వారికి శాలువా కప్పి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు కే శి పెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, మియాపూర్ రవీంద్ర చారి, బత్తుల మహేందర్ యాదవ్ లు పాల్గొన్నారు..

# రవాణా శాఖ మంత్రిని కలిసిన తెలంగాణ డ్రైవింగ్ స్కూల్ జేఏసీ సభ్యులు



**-రవాణా శాఖలో సారథి పోర్టల్ సమస్యలపై వినతి పత్రం అందజేత...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబరు 1, మనవార్త** రవాణా శాఖలో కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాహన, సారథి పోర్టల్ లో తలెత్తుతున్నటువంటి సమస్యలను, ప్రభుత్వాన్నికి జరిగినష్టాన్ని,వాహన చోదకులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ జేఏసీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ వాహన సారధి పోర్టల్ ఎదుర్కొన్న సమస్యను తక్షణమే నివృత్తి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై నిరంతరం తెలుసుకుంటూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సామ శ్రీకాంత్ రెడ్డి, ట్రెజరర్ కొండ కింది సురేందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ బాలరాజు, వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.